# కడుపు మండింది!

* ఆకెళ్ళ సూర్యనారాయణ *

★

తొమ్మిది లంఖణాలు చేసింది. అంకయ్య పెళ్ళాం బూచెమ్మ. ఆ నాడు పత్తెం పెట్టొచ్చు నన్నాడు చేతి నాడెం తెలిసిన గూడెంలోని గురవయ్య.

బియ్యపుకొట్టుదగ్గరకు పొద్దుట వచ్చేడు, బుట్ట చేత్తో పుచ్చుకుని అంకయ్య.

"పచ్చికడుపుకి జొన్నకూడెట్టకూడదంట. డొక్కల్నట్టుకుంటుందట. గురవయ్యే సెప్పేడు"

బియ్యపుకొట్టుకు కొంచెం దూరంలో ఎండలో కూర్చున్నాడు. ఎవ్వరికీ బియ్యం ఇయ్యటం లేదు. దొరగారొచ్చి బియ్యం తనిఖీచేస్తేకాని ఎవ్వరికీ ఇయ్యరుట. బియ్యపు ఆసామీ చెప్పేడు.

అందరూ బుట్టలతో తిరిగి వెళ్ళిపోతున్నారు. అంకయ్య చిన్నకూతురొచ్చి చెప్పింది: "ఓ రయ్యోయ్! అమ్మకు కాళ్ళూసేతులూ యిక్కలాగుతున్నాయంట బియ్యం తీసుకు బేగి రమ్మంది నిన్ను."

కూతుర్ని షావుకారికి చూపిస్తూ అడిగేడు: "బాబయ్యగోరూ! ఒక్క సేరు బియ్యమైనా యిప్పించండయ్యా! యింటిదానికి పత్తానికి కావాలి. సాలా నీరసపడిపోతోందంట బాబూ! కనికరించండి బాబూ!" ఎంతో దీనంగా షావుకారిని బ్రతిమాలేడు.

"ఫోరా! నీకు కాదురా చెప్పేది? ఎవ్వరికీ దొరగారు వచ్చేవరకియ్యకూడదని చెప్పటంలేదూ! రేపు రా! యిస్తాం."

"ఈయాలే కావాలి బాబూ పత్తానికి. రేపు మా జొన్నలే తింటావండి బాబూ! బాబులు మాబోటివారిని సూడకపోతే ఏలా బతకమండయ్యా!" తిరిగి బ్రతిమాలుతూ అన్నాడు.

'ఏమిటిరా! బొమ్మంటే! జొన్నలు తినుపో!'

"ఈయాలే జొన్నలు తింటే పేగుల్నట్టుకుంటుందంట బాబూ! ఒక్క సేరే యిప్పించండయ్యా! యింక రానండయ్యా!"

'జొన్నలు తినేవాళ్ళకు బియ్యం ఇయ్యకూ దొరగారి ఆర్డరు. ఫో! నీ కసలే ఇయ్యకూడదు.' తలుపు ఫెడేలుమని వేసుకొని లోపలకు వెళ్ళిపోయేడు షావుకారు.

మధ్యమధ్య గట్టిగా పిలిచి బ్రతిమాలుతూ, అలాగే కూర్చున్నాడు అంకయ్య. ప్రొద్దు తిరిగి పోతోంది. ఓ ప్రక్క డొక్కలో ఆకలిమంట యింటిదగ్గర బూచెమ్మ ఎలా ఉందోఅన్న ఆదుర్దా రెండవప్రక్క. అతని కడుపు మండిపోతోంది. పోనీ! జొన్నన్నం పెడదామంటే గురవయ్య డొక్కల్నంటుకుని తిరగబెట్టుతుందన్నాడు. ఏమీ పాలుపోక తలొంచుకుని అలాగే కూర్చున్నాడు దీనంగా మొహంపెట్టుకుని.

దొడ్డిదారిని కూలివాడికి మూటఎత్తి, చేతికి ఉంగరాలున్న వ్యక్తిని సాగనంపుతూన్న షావుకారును తలెత్తి చూసేటప్పటికి అంకయ్య కడుపు తిరిగి ఒక్కసారి మండింది. అరబస్తా బియ్యం ఒక్కడు తీసుకెళ్ళొచ్చు తనకొక్క సేరివ్వటానికి దొరగారు రావాలిట!"

కూలివాడు చురుకుగా తన పైపే వస్తున్నాడు. వెంట ఉంగరాలవ్యక్తితో దొడ్డిగుమ్మంలో షావుకారు అటూ యిటూ చూస్తూ నుంచున్నాడు.

కడుపుమంట అణచుకుంటూ తిరిగి అడిగేడు: అయ్యగారూ! ఒక్క శేరే నాయిప్పించండి బాబూ!


మాట లక్ష్యం పెట్టకుండానే, 'బొమ్మంటే నీకు కాదూ? రేపు రా!' చిరాకుగా అన్నాడు షావుకారు.

అంకయ్య మొహం జేవురించింది. మాడిన కడుపు ప్రతీకారం కోరుతోంది.

"ఒక్క సేరు నా కివ్వటానికి దొరగారు రావాలి? అరబస్తా ఆయనకిస్తావా? ఏటయ్యా యీ మోసం?

చురుకుగా వెడుతున్న కూలివాడికేసి వెళ్ళి మూట లాగి క్రింద పడేసేడు. అడ్డొచ్చిన ఉంగరాలసామిని కర్రతో బెదిరిస్తూ, "అడ్డొచ్చావా రకతం సేత్రాల సూత్తా. పొయ్యి, యీ బుట్టలో బియ్యం పొయ్యి." చేతికర్ర ఎత్తేడు.

వణకుతూన్న ఉంగరాలసామీ నౌకరుకేసి చూసేడు. ఏమీ చేయలేక నౌకరు మూటవిప్పి




ఉబ్బసానికి ఊపిరితిత్తుల వ్యాధులకు పురోహిత్ వారి శ్వాసహారి వాడాలని వైద్యులు చెప్పుతారు. ఇతర మందులచే ఉబ్బస వ్యాధి త్వరగా కుదర్చవచ్చుననుట అబద్ధము. అవి వ్యాధిని నిర్మూలించక లక్షణాలను అణచిపెట్టి మరింత జాస్తిఅగునట్లు చేస్తాయి.

పురోహిత్ వారి శ్వాసహారి శాశ్వతంగా వ్యాధిని కుదుర్చును. మీరు సుఖంగా నిద్రపోతారు. సుఖంగా భోజనం చేస్తారు. బాగా అరిగించుకుంటారు. క్రమముగా ఆరోగ్యం బాగుపడుతుంది. మీ ఊపిరితిత్తులు బలపడును. ఉబ్బసం శాశ్వతంగా తగ్గిపోతుంది.

రు. 2-6-0, 5-12-0, 10-0-0 ల ధరలలో, 3, 6, 12 ఔన్సుల సీసాలు లభ్యమగును. కావలసినవారు

ఇంగ్లీషులో జాబులు వ్రాయాలి.

తయారుచేయువారు :


డాక్టర్ పురోహిత్ ఫార్మసీ,

కొల్హాపూర్.

స్టాకిస్టు: మెసర్స్ అప్పా & కో.,

కెమిస్ట్సు, చైనాబజార్, మద్రాసు.

ఉబ్బసాన్ని పోగొట్టేందుకు
డాక్టర్ల మంచి మందు
శ్వాసహారి




పురోహిత్ శ్వాసహారి

DR. PUROHIT PHARMACY, KOLHAPUR.

బుట్టనిండా బియ్యంపోసి అంకయ్య చేతికిచ్చేడు.

పోవయ్యా యింక నీ దారిని. కర్రాచేత్తోనూ, బుట్టాచేతోనూ తీసుకొని, గబగబా తన యింటివైపు నడచేడు.

యింటిదగ్గరకు వెళ్లేటప్పటికి బూచెమ్మ నీరసంతో నులకమంచంలో పడుంది. ఏపించి కూడొండమని పెద్దకూతురుచేతికిచ్చి బూచెమ్మ మంచం దగ్గరకొచ్చేడు.

అంకయ్యను చూచి బూచెమ్మ కళ్లిప్పింది నీరసంతోటే. మంచంమీద కూర్చుని జరిగినదంతా చెప్పి, "కూడొండుతోంది పెద్దది కూంతసేపు తాళు" అన్నాడు.

జరిగిన సంగతి విన్న బూచెమ్మకు భయంతో నీరసం మెక్కువైంది. యిద్దరు పోలీసులతో సబిన్స్పెక్టరును చూచిన బూచెమ్మ "నా కొంప ములింగిందిరయ్యోయ్" అని ఒక్క అర్పు అరచి కళ్లు మూసింది భయంతో.

★

అంకయ్య ఎంత బ్రతిమాలినా వినక సబిన్స్పెక్టరు స్టేషనుకు రమ్మని అంకయ్యను జనసమూహంలోంచి రోడ్డుమీదకు తీసుకొనిపోతున్నాడు.

కొంచెం తెలివివచ్చిన అంకయ్య పెళ్లాం బూచెమ్మ శోషబోయి విరుచుకుపడిపోయింది అట్టె మంచంపై అఖరుసారిగా.

గిన్నెలో కూడెట్టుకువచ్చిన అంకయ్య పెద్దకూతురు "ఓరయ్యో! మాయమ్మ మన్నిడిసిపోయిందిరో! అంటూ అరచి చేతిలో గిన్నె నట్టే జారవిడిచి తల్లిమీద పడింది బోరున ఏడుస్తూ. జ్ఞానం తెలియని చిన్నకూతురూ కొడుకూకూడా అక్కతో పాటే గొల్లుమన్నారు. వెనక్కి తిరిగి లోపలకు వెడదామనుకుంటున్న అంకయ్యను యిద్దరు కానిస్టేబుల్సు చెరో రెక్క దొరకపుచ్చుకుని బరబరా లాక్కుపోతున్నారు స్టేషనువైపు.

'నడివీధిలో పట్టపగలు దొంగతనంచేస్తే ఏమవుతుంది' అంటూన్న షావుకారూ, "దొంగరాలా సామీ, వారి అనుగుబాటల్లో కనికరింపబడుతూన్న యితరుల మాటలూ, అంతా ఒక్కసారే గొల్లుమంటూ, ఏలోకమో చేరిన బూచెమ్మ కట్టెపై బడి ఏడుస్తూన్న తన పిల్లల రోదనధ్వనీ, ఉదయంనుంచీ గంజినీళ్లుకూడా ఎరుగని అంకయ్య ఖాళీకడుపూ ఏకమై, అతని చెవులలో వేడిగా ద్రవ్వ గింగుర్లెత్తుతుంటే, స్టేషనువైపు పోలీసుల వెంట నిర్జీవంగా నడుస్తున్నాడు కడుపుమంటతో